సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 31 మే 2024 పేజీలు 8

# రూల్స్ ఉంటే బేఫికర్

- వాల్టా చట్టానికి తూట్లు, నిబంధనలకు నీళ్లు
- కోర్టు కేసులో ఉన్న భూమిలో అక్రమంగా బోర్లు
- రౌడీలను కాపలా పెట్టి ఆరు బోర్లు వేసిన వైనం
- పోలీసులకు ఫిర్యాదు చేస్తే సివిల్ కేసు అంటూ కేస్ క్లోజ్




హైదరాబాద్ మేజర్ న్యూస్: రూల్స్ ఉంటే బేసికర్ అన్నట్లు రూల్స్ ను అధిగమించి చట్టాలను సైతం చేతులకు తీసుకున్న విధంగా అక్రమంగా బోర్లు వేయడం అక్రమార్కులకే దక్కింది. ఎన్నో సంవత్సరాలుగా కోర్టు వివాదంలో ఉన్న సర్వేనెంబర్ 1007 భూమిలో అక్రమంగా బోర్లు వేసిన పట్టించుకునే నాథుడు కరువయ్యారు. వాల్టా చట్టానికి నిబంధనలకు తూట్లు పడుతూ అక్రమంగా బోర్లు వేసినా సంబంధిత అధికారులు స్పందించడం లేదు. చట్టాన్ని చేతిలోకి తీసుకుని రౌడీ మూకల కనుసైగల్లో అక్రమంగా ఒకే చోట ఆరు బోర్లు వేసిన సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వారి అవినీతికి నిదర్శనం. నిబంధనల ప్రకారం బోర్లు వేయాలంటే రెవెన్యూ అధికారులచే వాల్టా చట్టం కింద అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే రెవెన్యూ అధికారుల నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా అక్రమంగా బోర్లు వేయడం చట్ట విరుద్ధం. కూకట్ పల్లి మండలంలోని ఖైతలా పూర్ సమీపంలో గల 1007 సర్వేనెంబర్ లో డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తోపాటు మరికొందరికి 36 ఎకరాల భూమి ఉంది. అయితే ఆ భూమి గత కొన్ని సంవత్సరాలుగా కోర్టు కేసులో ఉంది. అయితే ఎన్నికల కోడ్ లో ఉద్యోగులు బిజీబిజీగా ఉండగా అక్రమ దారులు రౌడీల సహకారంతో ఒకే చోట ఆరు బోర్లు వేయడం విశేషం. ఈ విషయమై ఓ వర్గం వారు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ పోలీసు అధికారులు ఏం మాత్రం సహకరించడం లేదని తెలుస్తోంది. గత ప్రభుత్వ హాయంలో అవినీతికి మరిగిన అధికారులు ప్రస్తుత ప్రభుత్వంలో మిగతా 3లో

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, స్థానికంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. గురువారం గాజులరామారంలోని కూన శ్రీశైలం గౌడ్ కార్యాలయం వద్ద పలు బస్తీలకు చెందిన నాయకులు ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి, ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందచేశారు.

## త్వరలోనే ముంపు ప్రాంతాల సమస్యకు పరిష్కారం

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని న్యూ గడ్డిఅన్నారం కాలనీవాసులు తమ యొక్క కాలనీ సమస్యల మీద ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి కాలనీ మొత్తం డ్రైనేజీ నీటితో అతలాకుతలం కావడం జరుగుతుంది అని తెలిపారు.పక్క నియోజకవర్గం ఐ.ఎస్.సదన్.నుంచి వచ్చే నూతన డ్రైన్ నిర్మాణం వల్ల ఇట్టి ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది అని తెలిపారు.కావున మాకు కూడా నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నికల కోడ్ రాకముందే నూతన డ్రైన్స్ నిర్మాణ పనుల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది అని తెలిపారు.అనంతరం ఎన్నికల కోడ్ రావడంతో టెండర్ ప్రక్రియ కొంత ఆలస్యంగా జరిగింది అని తెలిపారు.ఎన్నికల కోడ్ ముగియాగానే నూతన బాక్స్ డ్రైన్స్ కోసం టెండర్లు వేయించి విలుఅయినంత త్వరగా పనులు మొదలుపెట్టడం జరుగుతుంది అని తెలిపారు.ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయితే మీకు మరియు చుట్టుపక్కల కాలనీ వాసులకు ముంపు సమస్యల నుండి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,కాలనీ అధ్యక్షులు రఘు,ప్రసాద్,రామ్మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్‌గూడలో ఇష్టానుసారంగా నిర్మాణం పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు, బిల్డర్లు, నిర్మాణ దారులు ఎవ్వరి ఇష్టమొచ్చినట్లు వారు అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు అని ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్లే ఉన్నారు. కాని ఇప్పటికవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అసలు , బౌద్ధనగర్ డివిజన్లలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు ఎక్కడ లేవను కుంట, అడిగితే గల్లీ నాయకుల పేర్లు, అధికారులను అడిగితే కార్పొరేటర్ల పేర్లు మరి ఎట్లా ఎవరికి చెప్పాలి ఫిర్యాదు దారులు, మరి ఉన్నతాధి కారులకు చెపితే ఎన్నికల హడావిడి, మరి వీటిపై (డిసి) సమాధానం చెప్పాలి. షాబాద్ స్తంభాన్ని ఆక్రమి ంచి, నిర్మాణం కొనసాగిస్తున్నారు అని వార్త వచ్చినా స్పందించని టౌన్ ప్లానింగ్ అధికారులు. ఇప్పటికైనా సరిగ్గా పనిచేసే అధికారిని పంపి దానిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## డబుల్ బెడ్ రూం కేటాయింపుల్లో రెండుసార్లు లబ్ధి పొందిన జాబితాపై చర్యలు తీసుకోండి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా పరిధిలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపికలో రెండోసారి లబ్ధి పొందిన వారి ఇళ్ల మంజూరు తక్షణమే రద్దుచేసి అర్హులైన వారికి ఇవ్వాలని అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపిక జాబితాపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని అలాగే రెండుసార్లు డబుల్ బెడ్ రూమ్ లబ్ధి పొందడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్ నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. గురువారం డబుల్ బెడ్ రూం కేటాయింపుల్లో రెండుసార్లు లబ్ధి పొందిన జాబితపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆధారాలతో సహా బయట పెట్టడమే కాకుండా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా పరిధిలో గతంలో జన్నురం, వాంబ్యే, ఆరాజీకే పథకం కింద గతంలోనే ఇండ్లు పొందిన వారు, తల్లి, కూతుర్లకి, భార్యా, భర్తల వంటి ఆధారాలతో దాదావు 22 మంది మళ్లీ 2 బిహెచ్కె ఇండ్లు పొందడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జిహెచ్ఎంసి చుట్టుపక్కల, జిహెచ్ఎంసి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్లకి లబ్ధిదారుల ఎంపిక పాదదర్శక ఉంటుందని గొప్పలు చెప్పుకున్న కేసీఆర్, కేటీఆర్ లు ఈ తప్పులకు సమాధానం ఏం చెప్తారని అన్నారు. లబ్ధిదారులు గతంలోనే హౌసింగ్ బోర్డ్ స్కీమ్ కింద డబుల్ బెడ్ రూమ్లు పొందిన వారికి ఎలా ప్రస్తుతం ఇల్లు పొందగలిగరన్నారు. అదేవిధంగా ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే డబుల్ బెడ్ రూమ్ లక్కీ డ్రా లో పొందడానికి అవకాశం ఉంది. కానీ నాలుగు ఇండ్ల రెండు కుటుంబాలకు చెందిన వారే కావడం ఎలా సాధ్యమైందన్నారు. పెండ్లి కానీ అమ్మాయి కూడా డబుల్ బెడ్ రూమ్ ఏ విధంగా కేటాయించారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టడమే కాకుండా, ఎంపిక విధానంలో కూడా లోపబోయిష్టంగా ఉందన్నారు. ఎంపిక అంతా కూడా పాదదర్శకంగా జరగలేదని ఈ కొద్దీ పార్టీ సమాచార సేకరణతో అర్థం అవుతుందన్నారు. నిజాంపేట్ /బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్లోకి ఎంపికలో కులం కూడా తప్పుగా నమోదుగా ఉండడం, వారికే ఏ విధంగా ఎలా లబ్ధిదారులుగా ఎంపిక అయ్యారో తెలియడం లేదన్నారు. ముస్లింలు కూడా ఎస్సీ ఎస్టీ, బీసీలు/అథర్స్ పేర్కొంటూ ఇండ్ల కేటాయింపులు ఏ విధంగా జరిగాయని, దీనివల్ల నిజమైన కులానికి సంబంధించిన వారికి అన్యాయం జరిగినట్టె కదా అని ప్రయత్నించారు. డబుల్ బెడ్ రూమ్ ల ఎంపిక, లబ్ధిదారుల జాబితా మరొకసారి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని, నిజమైన లబ్ధిదారులకే డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని కోరారు. తాము సేకరించి అందించిన ఈ 22 మంది అర్హత లేని లబ్ధిదారులకి తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపులు రద్దుచేసి, నిజమైన లబ్ధిదారులకి డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలన్నారు. జిల్లా పరిధిలో అన్ని డబుల్ బెడ్ రూమ్ లో కేటాయింపులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, అర్హులైన వారికి కేటాయించి, ఈ సంఘటన బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, ఓబిసి మోర్చా జనరల్ సెక్రటరీ ముఖేష్, ఉపాధ్యక్షుడు కుమార్ గౌడ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, కిషన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ మాధవరావు, సీనియర్ నాయకుడు ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ స్వరలయ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ వార్షికోత్సవం

- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రపంచంలోనే భారతీయ సంగీతం, నృత్యానికి ప్రత్యేక స్థానం
- స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని శ్రీ స్వరలయ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ 15 వార్సికోత్సవ వేడుకలు ప్రలవి గార్డెన్స్‌లో వైభవంగా జరిగాయి. వేడుకలలో భాగంగా స్వరలయ విద్యార్థులు నిర్వహించిన శ్రీ శ్రీనివాస కళ్యాణం వైభవం, గణేష్ చంచరత్నమ్, కాళింగ నర్తనం, మరకతమణీమయ, స్వాగతం పాట, నగుమోముగనలేని తదితర సాంస్కృతి కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రపంచ సంగీత, నృత్యంలో భారతీయ సంగీతం, నృత్యానికి ఓ ప్రత్యేక స్థానం ఉందన్నారు. సంగీతం అనేది ఒక శ్రావ్యమైన రూపం అని, ఇది మన శరీరానికి ఉపశమనం కలిగించడంతో పాటు మానసిక ప్రశాంతత కలిగించడానికి సహాయ పడుతుందన్నారు. ఇది మన దైనందిన జీవితంలోని ఆంధోళన, ఒత్తిడి నుండి బయట పడడానికి సహాయ పడుతుందన్నారు. ఏ వయసు వారైనా సరే నృత్యం చేయడం వల్ల మానసిక , శారీరక ఎదుగుదల బలంగా ఉంటుందన్నారు. మెదడుకు ఏకాగ్రత శక్తిని పెంచుతుందని సంజయ్‌కుమార్ వివరించారు. శ్రీ స్వరలయ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చైర్మన్ దిలీప్ రాజన్, డాక్టర్ సౌజన్య రాజన్ గత 15 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులకు మన శాస్త్రీయ సంగీతం, నృత్యంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి దేశ, విదేశాలలో నిర్వహించిన సాంస్కృతిక వేదికలపై ప్రదర్శనల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిచే విదంగా తీర్చిదిద్దినందుకు సంజయ్‌కుమార్ వారిని అభినందించారు. నేటి యువత పాశ్చత్య సంస్కృతి వైపు మొగ్గు చూపుతున్నా కూడా కొంతమంది భారతీయ సంస్కృతి సంప్రదాయాలైన కట్టు, బొట్టుతో పాటు సంగీత, నృత్యాలను కాపాడుకోవాలనే ఆకాంక్షతో ముందుకు సాగడం హర్షణీయమన్నారు.

## తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

- గత ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించింది
- కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గౌరవిస్తుంది
- అమరుల కుటుంబాలను ఆదుకుంటుంది
- నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉద్యమకారులకు ఇళ్ల స్థాలు
- సోనియా గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో అందరికీ న్యాయం
- సీనియర్ కాంగ్రెస్ నాయకులు పటోళ్ల నాగిరెడ్డి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడి పదేళ్లు దగ్గరకు వస్తున్న సందర్భంగా తెలంగాణ ప్రజలకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పటోళ్ల నాగిరెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 60 ఏళ్ల కొట్లాట, మూడు తరాల, ఉద్యమం చివరకు తెలంగాణ రాష్ట ఏర్పాటు తొలి విడత మలివిడత ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. నీళ్లు నిధులు నియామకాలు అనే టాక్ తో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దగ్గరకు వస్తున్న అందులో తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల న్యాయం జరగలేదన్నారు. ఎసిసి అధినేత్రి సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ పార్టీ పేరుతో ఉద్యమ ఆకాంక్షలను నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు ఇస్తుందన్నారు. దానికి తాజా ఉదాహరణ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వడం హామీ ఇచ్చిందన్నారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీ ల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కృాఎషి చేసిందన్నారు. నిరంతరం ప్రజల కోసం ఆలోచించే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర మరింత అభివృాఎద్ధి చెందుతుందని తెలంగాణ అమరవీరులను కోరుకున్న రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు.

## నకిలీ విత్తనాల పట్ల రైతులంతా అప్రమత్తంగా వుండాలి

– ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 30): వానాకాలం పంటల సాగు ఆరంభమవుతున్న ప్రస్తుత తరుణంలో రైతులంతా నకిలీ పత్తి విత్తనాల పట్ల అప్రమత్తంగా వుండాలని మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ కోరారు. గ్రామాలలో కొందరు వ్యక్తులు ప్రభుత్వం అనుమతించిన పత్తి విత్తనాలను కావాలనే కొరత సృష్టించి నాణ్యమైన విత్తనాలకు బదులు నాసిరకం విత్తనాలను రైతులకు అంటగట్టడంతో పాటు ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విత్తనాలను విక్రయిస్తూ లక్షలు గడిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. మాడ్గుల మండలం నర్సాయపల్లిలో గురువారం పాండుగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని, గ్రామాలలో ఈరకం విత్తనాలు వాడితే అధిక దిగుబడులు వస్తాయని మాయమాటలతో మభ్యపెట్టజూసే వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. రైతులంతా విధిగా ప్రభుత్వం నుండి అనుమతి పొందిన డీలర్ల వద్దనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసి తప్పనిసరిగా రశీదులు పొందాలని ఆయన పేర్కొన్నారు. విత్తన డీలర్లు సైతం నాణ్యతకలిగిన విత్తనాలను కొరత చూపి నాసిరకం విత్తనాలను రైతులకు అంటగడ్తారని, విత్తనాల డిమాండ్‌ను ఆసరా చేసుకొని డీలర్లు రైతులకు అవసరమైన విత్తనాలలో పది ప్యాకెట్ల విత్తనాలు అవసరమైన రైతుకు రెండు నాణ్యత కలిగిన ప్యాకెట్లు ఇచ్చి మరో ఎనిమిది ప్యాకెట్లు నాసిరకం విత్తనాలు అంటగడుతూ అన్నదాతలను నిలువుదోపిడి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పాండుగౌడ్ వివరించారు. గతంలో రంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాల్లో అనేకమంది రైతులు నకిలీ విత్తన వ్యాపారుల మాటలు నమ్మి నాసిరకం పత్తి విత్తనాలు కొనుగోలు చేయగా పత్తిచేను ఏపుగా పెరిగినప్పటికి చెట్టుకు ఒకటి, రెండు కాయలతో కనీస దిగుబడి రాక పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం గుర్తుంచుకోవాలని కోరారు. వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంటల సాగుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని, గ్రామాలలో నకిలీ విత్తనాలను అంటగట్ట రైతులను మోసగించాలని చూసేవారిపై పోలీసుశాఖ కఠినంగా వ్యవహరించి పి.డి యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని పాండుగౌడ్ కోరారు.

## కొత్తబ్రాహ్మణపల్లిలో ప్రభుత్వ నిషేధిత బిటి విత్తనాలు పట్టివేత

★88 కిలోల బిటి విత్తనాలు సీజ్, ముగ్గురి అరెస్ట్ – రిమాండ్‌కు తరలింపు

★వివరాలు వెల్లడించిన మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 30): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లిలో ప్రభుత్వం నిషేదించిన బిటి రకం పత్తివిత్తనాలు అక్రమంగా నిల్వ వుంచి అమాయ రైతులకు విక్రయిస్తున్నట్లు మాడ్గుల మండల వ్యవసాయాధికారి గౌతమ్ ఫిర్యాదు మేరకు ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు మాడ్గుల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొత్త బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన దుగ్గింపూడి మద్రెడ్డి, అల్లం మద్రెడ్డి, అల్లం వినోద్‌రెడ్డిలు తమ ఇండ్లలో ప్రభుత్వం నిషేదించిన బిటి రకం విత్తనాలు నిల్వ వుంచి అమాయక రైతులకు విక్రయిస్తున్నట్లు ఈనెల 29న వ్యవసాయాధికారి గౌతమ్ ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. దీంతో పోలీసులు కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలోని ఆయా వ్యక్తుల నివాసాల్లో తనిఖీలు నిర్వహించగా 88 కిలోలు ప్రభుత్వం నిషేదించిన బిటి రకం విత్తనాలను గుర్తించి స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అదే విధంగా ఈ కేసులో పరారీలో ఉన్న మరికొందరి కొరకు గాలింపు జరుపుతున్నామని, తొందరలోనే వారిని అరెస్ట్ చేయడం జరుగుతుందని సి.ఐ విష్ణువర్ధన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో వివరించారు.

## గుడుంబా రహిత తెలంగాణకు ప్రజలంతా సహకరించాలి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 30): గుడుంబా రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యలకు ప్రజలందరు సహకరించాలని ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాధ్ చౌహాన్ కోరారు. ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి మండలాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి నాటుసారా తయారికి పాల్పడుతున్నవారిపై కేసులు నమోదుచేసినట్లు, అదేవిధంగా కిరాణషాపుల యజమానులకు అవగాహన చేపట్టి గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక, ఆర్.ఎస్ ముద్దలను నిలువరించి పలుచోట్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడం జరిగందని వెల్లడించారు. ఈ మేరకు కడ్తాల్ మండలంలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ 7మందిని గురువారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. బైండోవర్ చేసినవారిలో దేపావత్ రమేష్, రామావత్ రమేష్, కేతావత్ బక్యా, కేతావత్ మోతి, ఇస్లావత్ వాల్య, సిలివేరు చెన్నయ్య, సభావత్ చంద్రనాయక్‌లు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బైండోవర్ అయినవారు యేడాది లోపు తిరిగి గుడుంబా తయారీకి పాల్పడితే లక్ష రూపాయల జరిమానా లేదా యేడాది జైలు శిక్ష ఉంటుందని తహసీల్దార్ వివరించినట్లు సి.ఐ తెలిపారు.

# తలసేమియా బాధితులకు ఉచిత వైద్య సేవలు

- విద్యానగర్ రెడ్ క్రాస్ సొసైటీలో రక్తం అందజేత
- బాధితులకు ఉచిత ట్రాన్స్‌పోర్టు, బోజన వసతి
- సేవలను సద్వినియోగం చేసుకోవాలన్న మదర్ థెరిస్సా ఫౌండేషన్ చైర్మన్ చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:సమాజంలోని తలసీమియా బాధితులకు హైదరాబాద్ నగరం విద్యానగర్‌లోని రెడ్ క్రాస్ సొసైటీలో ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. బాధితులకు రక్తం అందజేయడంతో పాటు వారికి రవాణా ఖర్చులు, బోజన వసతి ఏర్పాటు చేస్తున్నారు. ఈ సేవలను బాదితులు సద్వినియోగం చేసుకోవాలని మదర్ థెరిస్సా ఛారిటుబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. తలసీమియా బాధితుల సహాయార్థం మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తం సేకరించి రెడ్ క్రాస్ సొసైటీకి అందజేశామన్నారు. అందులో భాగంగా గత నెలలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన బాధితులకు రాజ్ భవన్ నుండి వచ్చిన ప్రశంసా పత్రాలను గురువారం చేపూరి శంకర్ అందుకున్నారు. ఈ సందర్భంగా డా. ఉమాపతి రాంప్రసాద్ మాట్లాడుతూ బిపి, షుగర్ ఉన్న వారు కూడా బ్లడ్ ఇవ్వవచ్చని వ్యాక్సిన్ తీసుకున్న వాళ్లు కూడా ధైర్యంగా వచ్చి రక్తదానం చేయవచ్చన్నారు. సమాజహితం కోరుతు మదర్ థెరిస్సా ఫౌండేషన్ అధ్యక్షులు చేపూరి శంకర్ బ్లడ్ క్యాంపులు నిర్వహించి తలసీమియా బాధితులను ఆదుకోవడానికి రెడ్ క్రాస్ సొసైటీ వారు చేస్తున్న సేవలు హర్షణీయమన్నారు. చేపూరి శంకర్ సేవలు నేటి సమాజానికి ఎంతో అవసరమని కొనియాడారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ మాట్లాడుతూ తలసీమియా బాధితులకు విద్యానగర్‌లోని రెడ్ క్రాస్ సొసైటీ వారు ఉచతంగా బ్లడ్, మెడిసిన్. ఉచిత ట్రాన్స్‌పోర్ట్, బోజన వసతి కల్పిస్తున్నారని తెలిపారు. బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని కోరారు. దేశంలో రోజుకు 12 వేల మంది తలసీమియా బాధితులు మరణిస్తున్నారని మరణాలు ఆపడానికి వారి ప్రాణాలు కాపాడడానికి యువత ముందుకు వచ్చి రక్త దానంచేయాల్సిన అవసరం ఉందన్నారు. రక్తదానం చేయాల్సిన వారితో పాటు ఉచిత వైద్య సేవలను పొందాల్సిన వారు మరింత సమాచారం కోసం 9885123131 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఈ సందర్భంగా చేపూరి శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, లక్ష్మీ, సుమన్, చైతన్య, వైద్య బృందం పాల్గొన్నారు.

## సమాజసేవకు ఎన్టీఆర్ పురస్కారం అందుకున్న 'మల్కాని'



భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ ఎన్టీఆర్ 101వ జయంతిని బాగ్‌లింగంపల్లి సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. కవయిత్రి సమాజసేవకురాలు, బీసీ మహిళానేత మల్కాని విజయలక్ష్మికి అవార్డును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కుటుంబసభ్యులు పాల్గొనడం విశేషం. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## అలవైకుంఠం...!



నిర్మల నృత్యనికేతన్ డైరెక్టర్ నృత్యగురువు డా.నిర్మల విశ్వేశ్వరరావు, శిష్యబృందం ఆధ్వర్యంలో అన్నమాచార్య కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో మైసూర్ అసోసియేషన్ హాల్-ముంబైలో 'అలవైకుంఠం ఇల కళ్యాణం'డ్యాన్స్ బ్యాలే ప్రదర్శించారు.ఈ బ్యాలే విశేషంగా అలరించింది.ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## ఐక్యత, పోరాటం నినాదంతోనే సిఐటియు ఆవిర్భావం

సిఐటియు ఆవిర్భావ సభలో చంద్రమోహన్, కీసరి నర్సిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:వనస్థలిపురం ఆటోనగర్ పారిశ్రామిక వాడలో సిఐటియు 54వ ఆవిర్భావ వేడుక కార్యక్రమం జరిగింది. వార్షికోత్సవ కార్క్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డిలు హాజరై నేడు సిఐటియు ఆవిర్భవించి 54 సంవత్సరాలు అవుతుందని, కార్మిక వర్గ ఐక్యతకు సిఐటియు ఎనలేని కృషి చేసిందన్నారు. నూతన ఆర్థిక పారిశ్రామికవిధానాల ఫలితంగా కార్మిక వర్గం అనేక అవస్థలకు గురి అవుతుందన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికుల హక్కులన్నీ హరించి వేస్తుందన్నారు. కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం సిఐటియు నాయకత్వంలో ఎర్రజెండా నీడలో ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య, నాయకులు దయానంద్, రాజ్‌కుమార్, కాటం, నగేష్, కొండల్, రాములు, బాలాజీ, దయానంద్,, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కర్మన్‌ఘాట్, మేజర్ న్యూస్: యత్ నగర్ డివిజన్ పరిధిలో ఈ క్రింద సూచించిన కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ నిర్వహణ మరియు చెట్ల కొమ్మలను కత్తిరించడం కోసం క్రింది 11 కె.వి ఫీడర్‌లలో 31 శుక్రవారం 2 గంటల 30 నిమిషాల వ్యవధిలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. 33/11 కె.వి మదర్ డెయిరీ ఎస్ ఎస్ నుండి 11 కె.వి విజయ నగర్ కాలనీ ఫీడర్. 10:30 గంటల నుండి 13:00 గంటల వరకు, ప్రగతి నగర్, విజయనగర్ కాలనీ, బృందావన్ కాలనీ, వినాయక్ నగర్, లింగమయ్య వెంచర్, ఆర్టీసీ కాలనీ (2) 33/11 కె వి మదర్ డెయిరీ ఎస్ ఎస్నుండి 2.11 కె.వి శివమ్ హిల్స్ ఫీడర్. 14:00 గంటల నుండి 16:30 గంటల వరకు (3) ప్రియదర్శిని కాలనీ, ప్రగతినగర్, సి ఎస్ ఆర్ కాలనీ, నాగార్జున కాలనీ, వర్ధంగర్, దుర్గా నగర్, శివం హిల్స్, విష్ణు నగర్, రాజ రాజేశ్వరి కాలనీ, యెల్లా రెడ్డి కాలనీ, పావనగిరి కాలనీ, కె వి ఎన్ రెడ్డి నగర్, శ్రీరామ్ నగర్, శ్రీ కృష్ణ హిల్స్ విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియో గదారులు విద్యుత్ సిబ్బందితో సహకరించాలని ఏఈ ఆంజనేయులు కోరారు. చోవ్ పీరియడ్‌లో ఒనోరాటో తీసుకోవద్దని వినియోగదారులందరినీ అభ్యర్థించారు

## 75శాతం పెరిగిన రాంకీ ఇన్‌ఫ్రా లాభం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆకర్షణీయ ఫలితాలు నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికానికి స్టాండలోన్ ఖాతాల ప్రకారం రూ.548 కోట్ల ఆదాయం, రూ.84 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. త్రైమాసిక ఈపీఎస్ రూ.12 ఉంది. 2022-2023 ఇదే కాలంలో ఆదాయం రూ.411 కోట్లు, నికరలాభం రూ.48 కోట్లు, ఈపీఎస్ రూ.7 ఉన్నాయి. దీంతో పోల్చితే ఆదాయం 24శాతం, లాభం 75శాతం పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరం పూర్తి కాలానికి రూ.2,033 కోట్ల ఆదాయం రూ.360 కోట్ల నికరలాభం, రూ.52 కోట్లు ఈపీఎస్‌ను సంస్థ నమోదు చేసింది. 2022-23లో ఆదాయం రూ.1,474 కోట్లు, లాభం రూ.214 కోట్లు, ఈపీఎస్ రూ.31 ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం 38శాతం, నికరలాభం 68శాతం పెరిగాయి. ఏకీకృత ఖాతాల ప్రకారం ఈ సంస్థ గత ఆర్థిక సంవత్సరం రూ.2,161 కోట్ల ఆదాయం, రూ.321 కోట్ల నికరలాభం, రూ.44.48 ఈపీఎస్ నమోదు చేసింది. రూ.9,300 కోట్ల ఆర్డర్ బుక్: కంపెనీలో చేతిలో ప్రస్తుతం రూ.9,300 కోట్ల ఆర్డర్లు ఉన్నట్లు ఎండి వై.ఆర్. నాగరాజ, సీఎఫ్‌వో ఎన్.ఎస్. రావు వెల్లడించారు. కంపెనీకి ఉన్న అప్పు చాలా వరకు తీర్చినట్లు, ఇకపై స్థిరమైన వృద్ధి సాధించే దిశగా ముందుకు సాగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రధానంగా పారిశ్రామిక, అర్బన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులపై దృష్టి సారించినట్లు, ఈ విభాగంలో వృద్ధి అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు వైఆర్ నాగరాజ పేర్కొన్నారు.

## రూల్స్ ఉంటే బేఫికర్



**మొదటి పేజీ తరువాయి** :సైతం అక్రమాలు జరిగినప్పటికీ పట్టించు కోకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. తమ భూమిలో అక్రమంగా ఆరు బోర్లు వేసారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా వాటిని సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధమ య్యారు. అయితే పోలీస్ ప్రొటెక్షన్ కోసం రెవెన్యూ అధికారులు ఫిర్యాదు దారున్ని అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసి ప్రొటెక్షన్ కోరాల్సిందిగా సూచించారు. అక్రమంగా వేసినారు బోర్లను సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులు సుముఖంగా ఉన్నప్పటికీ పోలీసులు మాత్రం రెవెన్యూ అధికారులకు సహకరించకపోవడం పోలీసు అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. గత ప్రభుత్వంలో అధికారపక్షం వారికి పూర్తి మద్దతు తెలిపిన పోలీసు అధికారులు ప్రస్తుతం ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం బట్టి చూస్తే ఇంకా ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉన్నారన్న సందేహం వ్యక్తం అవుతుంది. మరోవైపు పోలీసులు ఇది సివిల్ కేసు అని తమకు సంబంధం లేదని చేతులెత్తేసే విధంగా మాట్లాడుతున్న తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చసి అక్రమంగా బోర్లు వేసిన వారిపై చర్యలు తీసుకున్నందుకు ఆదేశాలు జారీ చేయాలని బాధితులు కోరుతున్నారు.

## అంజనీకుమారి సేవకు 'బంగారునంది'పురస్కారం..



పీవీపీ అంజనీకుమారి(తెలంగాణ సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్) బంగారు నంది పురస్కారం అందుకున్నారు.ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది.విద్యాసేవలోనూ ,సాంస్కృతిక సంస్థలను ప్రోత్సహించడంలోనూ అంజనీకుమారి విశేష కృషిచేస్తున్నారని ఈ సందర్భంగా వక్తలు అభినందించారు.ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, సినీ దర్శకుడు ఎస్వీకృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి చేతుల మీదుగా అంజనీ కుమారి బంగారు నందిపురస్కారాన్ని అందుకున్నారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

## స్టార్ మా మనసారా "నిన్ను కోరి"




హైదరాబాద్,మేజర్ న్యూస్ : అభిమాన ప్రేక్షకులకు స్టార్ మా అందిస్తున్న సరికొత్త కథా కథనాల వినూత్న ధారావాహిక "నిన్ను కోరి". విదేశీ పెళ్లికొడుకుల పైన కలలుబీ అక్కడి అబ్బాయిల పెళ్లి సంబంధాల గురించి అపోహలుబీ అసలు నిజాలు, దాచిపెట్టిన వాస్తవాలు తెలిసిన తరవాత తలకిందులవుతున్న అమ్మాయిల జీవితాలు - ఈ సరికొత్త కథకి మూల స్తంభాలు. తెల్లారి లేచింది మొదలు టీవీలో, న్యూస్ పేపర్స్ లో ఇలాంటి విషయాలు వింటూనే వున్నాం, చూస్తూనే వున్నాం. అలాంటి సున్నితమైన భావోద్వేగాల కథ "నిన్ను కోరి". పరువు ప్రతిష్ట, కుటుంబ గౌరవం కోసం ఎంతో తపన పడే ఒక పల్లెటూరి పెద్ద ఇంట్లో జరిగే సంఘటనల సమాహారం ఈ కథ. ఏ పాత్ర ఏ సందర్భంలో ఎలా స్పందిస్తుందో, ఏ క్యారెక్టర్ ఎంత ధైర్యంగా నిలబడుతుందో.. ఏ క్యారెక్టర్ ఎలాంటి కన్విక్షన్ తో ఉంటుందో.. స్పష్టంగా ప్రతి క్యారెక్టర్ కి ఒక స్పష్టమైన పంథా ఉంటుంది. సందర్భాలు కూడా నిజజీవితం నుంచి వచ్చినవే. ఒక అమ్మాయి జీవితం గురించి, పెళ్లి గురించి ఎలా ఆలోచించాలి, ఏదైనా ఒక సమస్య వస్తే దాన్ని పరిష్కరించడానికి ఎలాంటి అవకాశాల్ని పరిగణన లోకి తీసుకోవాలి, బయటి ప్రపంచాన్ని ఎంత వరకు లెక్కలోకి తీసుకోవాలి.. లాంటి ఎన్నో విషయాలు ఈ కథలో అంతర్భాగంగా ఉండడం ఈ కథ ప్రత్యేకత. జూన్ 3 నుంచి.. మధ్యాహ్నం 12. 30 గంటలకు స్టార్ మా లో ఈ సీరియల్ ప్రసారమవుతుంది. తప్పక చూడండి.

# తలసేమియా వ్యాదిగ్రస్థులు ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలి

● తలసేమియాతో దేశంలో రోజుకు 12000 వేల మరణాలు ● మరణాల రేటు తగ్గించేందుకు యువత ముందుకు రావాలి.

● మదర్ థెరిసా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్




ఆల్వాల్, మేజర్ న్యూస్ : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారు, వివిధ స్వచ్ఛందా సంస్థలు నిపుణులైన వైద్యులచే అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మదర్ థెరిసా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చెవూరి శంకర్ పిలువునిచ్చారు. ఈ మేరకు గురువారం బషీరబాగ్ లో మాట్లాడుతూ దేశం లో వైద్య ఫరంగా వింత వింత వ్యాదులు డాక్టర్లకు సవాల్లు విసురుతున్నాయి.డాక్టర్లు ఆ సవాళ్లకు దిటుగా పరిష్కారాలు చూవుతూనే ఉన్నారు. ప్రస్తుతం మన దేశం లో తలసేమియా వ్యాధి భారిన పడి సుమారు 12000మంది దేశ వ్యాప్తంగా మరణిస్తున్నార న్నారు. తలసేమియా భాదితులకు విద్యానగర్, రెడ్ క్రాస్ సొసైటీ వారు ఉచితంగా, రక్తం, మందులు, ఉచిత ఒరేయానా సౌకర్యం, భోజన వసతి కల్పిస్తున్నారని పెర్కొన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రలు ఈ వ్యాధికి భలి అవ్వడం ఆందోళన కలిగిస్తున్న విషయం అన్నారు. ఈ మరణాల రేటు తగ్గాలంటే యువత ఉచిత వైద్య న్ని సద్వినియోగం చేసుకునేందుకు ముందుకు రావాలని పిలువునిచ్చారు. అంతేకాడు ఆరోగ్యావంతులైన యువత ముందుకు వచ్చి రక్త దానాలను చేయాలని కోరారు. బి. పి., షుగర్, వ్యాకసిన్ వేసుకున్నా వారుకూడా రక్తదానం చేయవచ్చని అన్నారు. థైరాయిడ్, అస్తమా ఉన్నవారు మాత్రం రక్తదానం చెయ్యటానికి విలులేదని వివరించారు. ఈ సందర్భంగా రాజభవన్ నుండి వచ్చిన ప్రశంసా పత్రాలను డా. ఎమ్. ఉమాపతి, రామ్ ప్రసాద్, రక్తదానం చేసిన దాతలకు అందజేశారు. రక్తం కావాలనుకొనే తలసేమియా భాధపడుతున్నా వారు 9885123131ఫోన్. నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, డాక్టర్ శ్రీనివాస్, సుమన్, చైతన్య, వైద్యబృాఎందం సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గీతంలో పాపన్నకు సముచిత స్థానం ఉంటుంది

## గేయ రచయిత అందెశ్రీతో గౌడ నేత అంబాల నారాయణ గౌడ్ సమాలోచన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జయ జయహే గేయంలో సర్వాయి పాపన్న గౌడ్, సమ్మక్క సారలమ్మలకు సముచిత గౌరవం కల్పిస్తానని గేయ రచయిత కవి అందెశ్రీ తమ ఆత్మీయ కలయికలో అన్నట్లు గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, రాష్ట్ర గీతం ఆవిష్కరణ జరగనున్న నేపథ్యంలో ఇరువురు కలుసుకొని గురువారం సుదీర్ఘ చర్చలు జరిపినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా అందెశ్రీ తనతో మాట్లాడుతూ... పాపన్న పుట్టిన నేలన, తను కదలాడిన అడుగు జాడల దూలిలో తిరగాడిన తను, జయ జయహే గీతములో పాపన్న ఎలా మరుస్తానని అన్నట్లు చెప్పారు. ఈ గీతంలో పాపన్నకు సముచిత స్థానం ఉంటుందని స్పష్టం చేశారని అన్నారు. పాపన్న చరిత్రను తన చిన్నతనంలోనే శారద కల్ల కళాకారులు ఆడి పాడే పాటను తనుపాడే వాడినని అందెశ్రీ అన్నట్లు చెప్పారు. బైరాన్ పల్లె , పాపన్న పోరాడి తిరగాడిన ఉసునాబాధ్ సర్వాయిపేట, ఈ రెండు నేను పుట్టిన నేల పొలిమేరలే అన్నట్లు తెలిపారు అన్నారు పాపన్న తల నరికిన నేలలో పుట్టిన తను ఆయన పోరాట పట్టిమను అనువణువున తెలిసిన వాడినన్నట్లు చెప్పారన్నారు. కనుక జయ జయహే తెలంగాణ గీతంలో పాపన్నకు సముచిత స్థానం తప్పక ఉంటుందని అందెశ్రీ తెలిపినట్లు అంబాల నారాయణ గౌడ్ వెల్లడించారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కానుకగా పెన్షనర్ల చిరకాల వాంఛను నెరవేర్చాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కానుకగా ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీకి నిర్ణయం తీసుకుని 33 ఏళ్ల ఉద్యోగులు, పెన్షనర్ల చిరకాల వాంఛను నెరవేర్చాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమరెల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూము అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గోట్ల సూర్యకళ,ఉపాధ్యక్షుడు ఎస్.వేణుగోపాల స్వామి , కోశాధికారి రామనాథం చెట్టి, సంయుక్త కార్యదర్శి జె . ఝాన్సీ రాణి తదితరులు విలేకరులతో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలో ఉద్యోగులకు గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసిందని గుర్తు చేశారు .దీని వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారని వివరించారు. ఇళ్ల కోసం ఎదురు చూసి అనేక మంది పెన్షనర్లు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జాప్యాన్ని నివారించి బీటీఎన్జీఓ గచ్చిబౌలి మాక్స్ హౌసింగ్ సొసైటీకి స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుని తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు కానుకగా ఇవ్వాలని విన్నవించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం నెల రోజుల్లోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తెలంగాణ ఉద్యమ సందర్భంగా హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో విస్మరించిందని గుర్తు చేశారు . గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడమే కాకుండా 1991లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను వెనక్కి తీసుకుని తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. ఈ విషయమై గత ప్రభుత్వంలో అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యోగులు, పెన్షనర్లకు నమ్మకం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృాఎక్పథంతో వ్యవహరించి తమకు ఇళ్ల స్థలాలు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. దీనికి గాను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు ఇళ్ల స్థలాలు ఇస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు .రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ... రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆల్వాల్ లోని తోట ముత్యాలమ్మా దేవాలయంలో ప్రత్యేక పూజలు

## పాల్గొన్న మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఇటీవల మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి అధిక మెజారిటీ తో విజయాన్ని సాధించాలని కోరుతూ ఆల్వాల్ రైతు సొసైటీ మాజీ ఛైర్మెన్ తోట దశమంతా రెడ్డి ఆధ్వర్యంలో లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈ కార్యక్రమంలో అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కూడా పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగం గా,116 కొబ్బరికాయాలను,దశమంత రెడ్డి, స్థానిక నాయకులతో కలసి కొట్టి విజయాన్ని కలుగజేయాలని అమ్మావారిని వేడుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిమ కలిగిన తోట ముత్యాలమ్మ వారు, కోరిన కోర్కెలను తీర్చే ఇలావేల్పుగా పేరుపొందిందని, అందుకే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని, ఈ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిగించాలని, ఆమె ఆశీస్సులు కోరుతూ ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నానని తెలిపారు. ఆ తల్లి దీవెనలతో విజయం సాధిస్తానని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోజి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నర్సిహ్మా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కిషన్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ‘రావమ్మ భారతి’



మన దేశంలోనూ,ప్రపంచంలోనూ జరుగుతున్న పరిణామాలపై ప్రముఖ అభ్యుదయ కవి గజవెల్లి దశరథరామయ్య ‘రావమ్మ భారతి’అని ఇలా స్పందించారు.. 1(పల్లవి).మేము పుట్టిన భరతనేలకు నిండుగ కైదండలిడుదుము తల్లిగుండెల సుగంధములను జాతి జనతకు అందజేతుము చరణములు–. 2. భరతనేలకు చెరుపు చేసే మూడులను దునుమాడి గెలుతుము.దేశమాత సమగ్రసౌస్టవ రూపశిల్పిగ కవులెల్లరు ము నిలిచి యుందుము. 3. మానవతను మంటగలిపె మత పిశాచుల సతకరింతుము వర్తమాన చరిత్ర పుటలపై మత దురర్థ్వము తొలగద్రోతుము. 4. వజ్రోత్సవప్రభ విరజాజులై భారతి పేరురములై కుసుమార పరిమలమ్ములు జిమ్మ రమణీయ గీతికల మధురానుభూతుల భరత జాతికి హాయి గొల్పజేతుము5.వేదవేంద్రులు మహామహోన్నతులు కవుల జ్ఞానభానుమయూకములు మెరసి భారతిగుండెన కవితా జయంతికల్ విరసె జాతి సమ్మోనతను కీర్తించ కవి కవితావిపంచికల్ మ్రోగె అక్షరసుధాఝరి మధురిమల్ పొంగనేలన6 దాశరథులు ధర్మకేతల పద సుధామాధుర్యమందు కదిలె పదుమలు చంద్రకిరణ సమ్మోహనమై..భారత స్రోతల వీనుల విందు సల్ప స్వాతంత్ర గీతికలందు భాసుర మనోజ్ఞ ప్రౌఢిమరస భావములు ఉప్పొంగ కవి కలమ్మున జాతి సమైక్యత కైత రసభంగులు పొంగె స్వాతంత్రమహోన్నతి శ్రుతుల కవివర్యుల పండిత పామరులెల్లరు హసిత లసిత వికసిత ముఖకమలమ్ముల కల్మి నా దేశమని పొగడబోనిరి నీ ఖ్యాతి దిగ్దిగంతములు చేర ఈ విశ్వము క్రోధ మాత్సర్య దువ్యాళ క్షేలస్వార్థ హాలాహలంబు కీలభీరమై అల్లకల్లోలంబయ్యే ఈ జగమ్ము సర్వము దయాళువై లెమ్ము భారతి ఈ ధరత్రి రక్షితవు నీవై మమత సమత మాయమైన ధాత్రికి సమతాభావమ్ము నేర్ప సౌజన్యంతో రమణీయ సుమనోహర రథమ్మునెక్కి రావమ్మా భారతీ రుద్రకాళికా మూర్తివై మరో ప్రక్క స్వార్థ జాలలు పెరిగె విద్రోహమ్ముల్ పెక్కిటిల్లె కుటిల కపట దుర్వారంబు బలంబులిడే మనస్పర్థ సంకులమై ధాత్రికి శాంతిని ప్రసాదింప అడుగులిడి వడివడిగా రావమ్మా భారతి..కత్తికి పదునెక్కించి కుత్తుకల్ తెగకోసి మనుజులు ధనుజులుగా మారి అనుజుల మానప్రాణాలు దీసి ధరణిగుండియపై మరఫిరంగులు పేల్చి క్షిపణులు అంబరాన నడిపిరి పొగలు గగన వీధుల పొంగె భగభగ ధరణీతలంబు మండె ఇనుపగుండ్ల వానలు పొరలె నెత్తురు సోనలు ప్రవహించె మతము వేరొక మతము అంతము చేయబూనె క్షిపని యుగమ్ము ఈ జగమ్మునకు ఏమి ఫలమ్మునిచ్చునో దేశమును మరో దేశము మ్రింగువేళ ఈ వసుధాంగనముపై బాకును పూరేకుగా మార్చ రావమ్మ భారతి, ఒకవైపు ధ్యానుల మరో వైపు విజ్ఞానులు కల్లాకపటము ఎరుగని ప్రజల వధించిరి చూడు ఈ రాకాసి మూకల పోకార్చి శాంతిని దిద్ది తీర్చ ఈ వసుధాంగనముపై బాకును పూరేకుగా మార్చ రావమ్మ భారతి...!!(గజవెల్లి, బడ ంగ్‌పేట్8985 754016)

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా 11కేవీ సాయినగర్ ఫీడర్ నుండి నేడు మధ్యాహ్నం 2: 30 గంటల నుండి 5 గంటల వరకు సాయినగర్, ఏ ఎన్ జి, ఆర్ జి కె ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బాచుపల్లి విద్యుత్ అధికారి ఏఈ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# రికార్డు




కళానిలయం కార్యక్రమంలో వ్యవస్థాపకులు ఏ.సురేందర్,పుష్పలతలు అతిథుల చేతుల మీదుగా రికార్డును అందుకున్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# రాజ్ మహల్లా బస్తీలో పర్యటించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రజల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రాజ్ మహల్లా బస్తీలో గురువారం సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. బస్తీ పెద్దలు జానకిరామ్, నరసింగరావు, శ్రీశైలం, శ్రీనివాస్ ,దిలీప్ తదితరులు నిరుపయోగంగా ఉన్న చేతి పంపు ను తొలగించి పవర్ బోర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ ప్రాంతంలో గుడి, కమ్యూనిటీ హాల్ సైతం ఉండడంతో ట్యాంకును నిర్మించి నల్లాలు ఏర్పాటు చేస్తే మరింతగా బోరు నీటిని ఉపయోగించుకోవచ్చునని అన్నారు. దీంతో స్పందించిన కార్పొరేటర్ జలమండలి జీఎం రామకృష్ణ ,మేనేజర్ మహేందర్ రెడ్డిలకు ఈ సమస్యపై వినతిపత్రం అందజేశారు. తమ బస్తీ జలమండలికి సమీపంలో ఉన్న ,నీటి సమస్యతో సతమతమవుతున్నామని బస్తీ వాసులు కార్పొరేటర్ తో అన్నారు. దీంతో నీటి సమస్య పరిష్కారానికి కొత్త పైపులను ఏర్పాటు చేశారు. తమ సమస్యలపై వెంటనే స్పందించి అధికారులతో కలిసి పరిష్కార మార్గాన్ని చూపించిన కార్పొరేటర్ పట్ల బస్తీ వాసులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కి, జగదీష్ ,హితేష్ ,బస్తీ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# కలుషిత నీరు సరఫరాపై చర్యలు తీసుకోండి



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని హెమావతినగర్ బస్తీలో కలుషిత త్రాగు నీరు సరఫరా అవుతుంది ఈ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వాటర్‌వర్క్స్ జీం హరిశంకర్‌ను తన కార్యాలయంలో గురువారం సంజీవ కలిసి డ్రైనేజి పైప్‌లైన్ లీకేజి కారణంగా త్రాగు నీరులో కలిసి కలుషితం అవుతుంది, వెంటనే పైప్‌లైన్‌కు మరమత్తులు అవసరమైన చోట కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసి కలుషిత నీరు సరఫర సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆనంద్‌నగర్ కాలనీ ప్రజల నీటి కష్టాలు తీరలన్న సంకల్పముతో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 10 లక్షల నిధులతో కొత్త పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రారంభించిన పనులు నత్తనడకన సాగుతున్నాయి త్వరతగతిన పనులు పూర్తి చేసి ప్రజల నీటి కష్టాలు తీర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బాలు, తరుణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ధూమపానం ఆరోగ్యానికి హానికరం - వాపింగ్ (ఈ సిగిరెట్) కూడా..

**- కామినేని హాస్పిటల్స్ కన్సల్టెంట్ వైద్యులు శ్రీకృష్ణ రాఘవేంద్ర బొడ్డు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ :ధూమపానం ఆరోగ్యానికి హానికరమని కామినేని హాస్పిటల్స్ (ఎల్బీ నగర్) కన్సల్టెంట్ వైద్యులు శ్రీకృష్ణ రాఘవేంద్ర బొడ్డు తెలిపారు. వాపింగ్ (ఈ సిగరెట్) కూడా ప్రమాదకరమేనని పేర్కొన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31వ తేదీన పురస్కరించుకొనిఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ రెండూ సమాజంలో ప్రబలంగా ఉన్న అలవాట్లు అన్నారు. ఇవి వ్యక్తుల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతాయన్నారు. యువతలో వాపింగ్ అలవాటుగా మారిందన్నారు. దీర్ఘకాలిక ప్రభావాలను అర్థం చేసుకోకుండా పురుషులు, స్త్రీలు వాడుతున్నారన్నారు. ధూమపానం అలవాటు ఉన్న వ్యక్తులు వాపింగ్‌ను మంచి ప్రత్యామ్నాయంగా చూస్తున్నారన్నారు. శాస్త్రీయ అధ్యయనాలు పరిశీలిస్తే వాపింగ్, ధూమపానం రెండూ ఆరోగ్యానికి హానికరమేనన్నారు. వాపింగ్ (ఈ సిగరెట్లు) అనేవి సురక్షితమైన ప్రత్యామ్నాయమని వాదిస్తున్నారని తెలిపారు. అయితే, వాపింగ్తో ఊపిరితిత్తులలో మంట, చికాకు, ఆర్గాన్ డ్యామేజ్తో పాటు వ్యసనానికి కారణం అవుతుందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. దీర్ఘకాలిక ప్రభావాలు పూర్తిగా అర్థం చేసుకోవడం లేదన్నారు. ఊపిరితిత్తులకు పంపిణీ చేసే డయాసిటైల్, భారీ లోహాలు, అస్థిర కర్బన సమ్మేళనాలు (వీవోసీలు) వంటి వాపింగ్ కోసం ఉపయోగించే పదార్థాల నుంచి హాని కలుగుతున్నట్లు రుజువులు ఉన్నాయన్నారు. ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేకుండా.. నికోటిన్‌కు దూరంగా ఉంటూ, వాపింగ్ కు దగ్గరగా ఉంటూ నెమ్మదిగా తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని తెలిపారు. ఇది సురక్షితమైన ఎంపిక అని తమ ఎంపికను సమర్థించుకుంటున్నారని వాపోయారు. ధూమపానం అనేది బర్నింగ్ ఇష్యూ అన్నారు. పొగాకు పొగలో ఆరు వేలు కంటే ఎక్కువ రసాయనాలు ఉంటాయన్నారు. ఇవి విషపూరితమైనవి, క్యాన్సర్ కారకమైనవి అన్నారు. ధూమపానం గుండె జబ్బులు, స్ట్రోక్, క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీవోపీడీ), వివిధ రకాల క్యాన్సర్‌లకు దారితీస్తుందన్నారు. ఇది శరీరంలోని అన్ని అవయవాలను ప్రభావితం చేస్తుందన్నారు. 'రెస్పిరేటరీ రీసెర్చ్'లో సంప్రదాయ సిగరెట్‌ల కంటే ఈ సిగరెట్లు తక్కువ హానికరం అన్నారు. అయినప్పటికీ అవి కూడా ప్రమాదాన్ని కలిగిస్తాయన్నారు. దీర్ఘకాలిక ప్రభావాలు చాలా తక్కువగా పరిశోధించబడ్డాయన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నిధులు సమకూర్చిన మరో అధ్యయనంలో ఈ సిగరెట్‌ల దీర్ఘకాలిక వినియోగం రక్తనాళాల పనితీరును గణనీయంగా దెబ్బతీస్తుందన్నారు. హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందన్నారు. వాపింగ్, ధూమపానం రెండూ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే దీర్ఘకాలిక ప్రతికూలతలను కలిగి ఉంటాయన్నారు. వాపింగ్ సురక్షితమైన ప్రత్యామ్నాయంగా చెప్తున్నారన్నారు. కానీ దీనిపై దీర్ఘకాలిక అధ్యయనాలు లేవన్నారు. హానికరమైన రసాయనాలతో నష్టాలు తప్పవన్నారు. ధూమపానం ప్రధాన ఆరోగ్య ముప్పుగా పరిగణించబడుతుందని తెలిపారు.

# ఫెడరల్ బ్యాంక్ కస్టమర్లు టాటా ఏ ఐ ఏ జీవిత బీమా సొల్యూషన్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన ఫెడరల్ బ్యాంక్, భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా కంపెనీలలో ఒకటైన టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్‌తో బ్యాంక్ ఇన్సూరెన్స్ టై-అప్‌ను ప్రకటించింది. ఈ వ్యూహాత్మక కూటమి ఫెడరల్ బ్యాంక్ కస్టమర్లకు టాటా ఏ ఐ ఏ లైఫ్ యొక్క సమగ్ర బీమా ఉత్పత్తి సూట్‌కు యాక్సెస్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఫెడరల్ బ్యాంక్ విస్తృతమైన నెట్‌వర్క్‌ను కలిగి ఉంది, ఇది టాటా ఏ ఐ ఏ తన పాదముద్రను మరింత బలోపేతం చేయడానికి వీలు కల్పిస్తుంది. రెండు సంస్థలు భాగస్వామ్య సమ్మేళనాలను జోడించడం ద్వారా సాంకేతికత ప్రారంభించబడిన, వినియోగదారు కేంద్రీకృత వ్యాపార నమూనాపై దృష్టి సారించాయి. ఫెడరల్ బ్యాంక్ కస్టమర్ల కోసం, టర్మ్ ఇన్సూరెన్స్, సేవింగ్స్ మరియు వెల్త్ క్రియేషన్ ప్లాన్‌లు, రిటైర్మెంట్ మరియు పెన్షన్ సొల్యూషన్స్ మొదలైన వాటితో సహా టాటా ఏ ఐ ఏ యొక్క విభిన్నమైన, వినియోగదారు కేంద్రీకృత జీవిత బీమా సొల్యూషన్‌ల నుండి ప్రయోజనం పొందేందుకు ఈ భాగస్వామ్యం వారిని అనుమతిస్తుంది. హై లైఫ్ కవర్, మార్కెట్ లింక్డ్ రిటర్న్స్ మరియు హెల్త్ , వెల్నెస్ ప్రయోజనాల యొక్క ట్రిపుల్ ప్రయోజనాలను అందించే పరమ రక్షక్. టాటా ఏ ఐ ఏ యొక్క సానుభూతి నేతృత్వంలోని పరిష్కారాలకు మద్దతు ఉందిబీ అత్యుత్తమ తరగతి సాంకేతిక పరిష్కారాల ద్వారా ఆధారితమైన టెక్ ఎనేబుల్డ్ సర్వీస్ అనుభవం. ఫెడరల్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షాలిని వారియర్ మాట్లాడుతూ – టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీతో వ్యూహాత్మక కార్పొరేట్ ఏజెన్సీ బ్యాంక్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యాన్ని ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ భాగస్వామ్యం మా విలువైన కస్టమర్‌లకు అత్యుత్తమ బీమా ఉత్పత్తులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతీయ వినియోగదారుల మధ్య బీమా వ్యాప్తి తక్కువగా ఉందనేది అందరికీ తెలిసిన విషయమే, మరియు ఈ భాగస్వామ్యం ద్వారా, మా కస్టమర్‌లకు ఆర్థిక భద్రత మరియు సంపద నిర్వహణను మెరుగుపరచడం బ్యాంక్ లక్ష్యం. ఈ రెండు గౌరవనీయమైన బ్రాండ్‌ల కలయిక ఎల్లప్పుడూ కస్టమర్ అంచనాలను అధిగమించాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ యొక్క చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్-బ్యాంక్ ఇన్సూరెన్స్ రమేష్ విశ్వనాథన్ మాట్లాడుతూ, "టాటా ఏ ఐ ఏ వద్ద, మా వినియోగదారులను భాగస్వామిగా చేయడమే మా ప్రయత్నం, వారికి సానుభూతితో కూడిన సేవా అనుభవంతో అత్యుత్తమ-తరగతి జీవిత బీమా పరిష్కారాలను యాక్సెస్ చేయడం. ఫెడరల్ బ్యాంక్ వంటి ప్రసిద్ధ మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న బ్యాంక్‌తో దీర్ఘకాలిక సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు.

## భారతదేశం యొక్క ఫార్మా రంగాన్ని 2030 నాటికి యుఎస్‌డి 130 బిలియన్లకు చేర్చే లక్ష్యంతో ఫార్మాలిటికా 2024



హైదరాబాద్, మేజర్ న్యూస్: కోవిడ్ అనంతర కాలంలో ఫార్మాస్యూటికల్ పరిశ్రమను పునర్నిర్వచించడంపై దృష్టి సారించి భారతదేశంలో ఇన్ఫార్మా మార్కెట్స్ నిర్వహిస్తున్న ఫార్మాలిటికా 10వ ఎడిషన్ ఈరోజు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ప్రారంభమైంది. ఉదయ భాస్కర్ , ఫార్మెక్సిల్ డైరెక్టర్ జనరల్, డాక్టర్ గౌరవ్ ప్రతాప్ సింగ్ జదౌన్, సీనియర్ ప్రిన్సిపల్ సైంటిఫిక్ ఆఫీసర్, ఇండియన్ ఫార్మకోపోయియా కమిషన్, ఏవిపివన్ చక్రవర్తి, అంబాసిడర్ – ప్రపంచ ప్యాకేజింగ్ ఆర్గనైజేషన్ %a% బోర్డు సభ్యుడు, ఫార్మెక్సిల్‌బి ఆర్.కె. అగర్వాల్, జాతీయ అధ్యక్షుడు, బీడీఎంఏ (బల్క్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్)బి గోపాల్ మాడభూషి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ లీడర్, సౌత్ ఏషియా, వెయోలియా వాటర్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్, భారతదేశంలోని ఇన్ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మరియు భారతదేశంలోని ఇన్ఫార్మా మార్కెట్స్ సీనియర్ గ్రూప్ డైరెక్టర్ రాహుల్ దేశ్ పాండే వంటి ముఖ్య ప్రముఖుల సమక్షంలో ప్రత్యేక ప్రారంభోత్సవ వేడుక జరిగింది.

ఫార్మాస్యూటికల్ పరిశ్రమ యొక్క గణనీయమైన వృద్ధిని వెల్లడిస్తూ , ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్) డైరెక్టర్ జనరల్ రవి ఉదయ భాస్కర్ మాట్లాడుతూ, మహమ్మారి, మహమ్మారి అనంతర కాలంలో, భారతీయ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ గణనీయమైన తోడ్పాటు అందించింది. మేము 2024 ఆర్థిక సంవత్సరంలో యుఎస్ డి 27.8 బిలియన్ల విలువైన ఔషధాలను ఎగుమతి చేసాము, అనేక ప్రపంచ సవాళ్లు ఉన్నప్పటికీ 9.6% వృద్ధి రేటును సాధించాము. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 31 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని మేము అంచనా వేస్తున్నాం. మా ఎగుమతుల్లో 50% అధిక నియంత్రణ కలిగిన మార్కెట్లకు వెళ్తున్నాయి" అని అన్నారు. భారతదేశం మరియు టర్కీ మధ్య ఫార్మా వాణిజ్యం యొక్క సంభావ్యతను టర్కీ కాన్సుల్ జనరల్,ఓర్హన్ యల్మాన్ ఓకాన్ మాట్లాడుతూ భారతదేశానికి ఫార్మా రాజధానిగా హైదరాబాద్ మారుతోంది. భారతదేశం మరియు టర్కీ రెండూ ఈ రంగంలో ఎదుగుతున్నాయి, గణనీయమైన వాణిజ్యం మరియు సహకార అవకాశాలను అందిస్తున్నాయని అన్నారు. ఈ రంగంలోని అవకాశాలను గురించి భారతదేశంలోని ఇన్ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ భారతదేశం యొక్క బల్క్ డ్రగ్ ఉత్పత్తికి కేంద్రంగా హైదరాబాద్ వెలుగొందుతుంది. అభివృద్ధి చెందుతున్న పోకడలు, ప్రబలంగా ఉన్న సవాళ్లు , ఆశాజనక అవకాశాల గురించి చర్చలతో పరిశ్రమ నాయకులు మరియు వాటాదారులకు కీలకమైన వేదికగా ఫార్మాలిటికా వృద్ధి చెందుతుందన్నారు.



లక్ష్మీసామ్రాజ్యంకు అభినందనలు నార్త్ అమెరికాలోని నార్త్‌వేగాస్‌లో ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్(ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్,నార్త్అమెరికన్ ఓపెన్,లాస్‌వేగాస్) పోటీల్లో స్వర్ణపతకం సాధించారు లక్ష్మీసామ్రాజ్యం న్రా. రాష్ట్రపతితో పాటు రాష్ట్రానికి చెందిన పలువురు నేతలు అభినందనలు తెలిపారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్



సూర్య

శుక్రవారం
31 మే 2024

# కన్నుల పండువగా శ్రీలక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవము



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 30) : మండల కేంద్ర సమీపంలోని కొండ పై స్వయంభూగా వెలసిన శ్రీలక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం తలకొండపల్లి జడ్పిటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్, మాజీ మీషన్ భగీరథ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ మంజుల దంపతుల ఆద్వర్యంలో గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారంతో నిర్మించిన లక్మి నరసింహ స్వామి దేవాలన్ని నిర్మించి సంవత్సరం కావస్తున్న శుభ సందర్భంగా నిర్వహింస్తున్న ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గురువారం ఆలయాన్ని విధ్యుత్ ద్వీపాలతో, పచ్చని పందిళ్ళతో సర్వాంగసందరంగా తీర్చిదిద్దారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి నాగర్‌కర్నూల్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్‌లు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , జైపాల్‌యాదవ్‌లను ఉప్పల వెంకటేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ మాట్లాడుతూ రాజకీయంలో గెలుపోటములు ఎలా ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తన సహాయ సాకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావనలు అలవర్చు కున్నప్పుడే సమాజం బాగుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యాక్షురాలు తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్, మాజీ జడ్పటీసి పద్మ నర్సింహ్మ, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యాక్షులు గోపాల్‌నాయక్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, గిరిజన ఐక్యవేదిక కోఆర్డీనేటర్ కొర్ర కృష్ణనాయక్, నాయకులు దశరతం, రవి, మోహన్‌రెడ్డి, మల్లేష్, శ్రీశైలంగౌడ్, సంపత్, జగతయ్య, మధు, శంకర్, విష్ణువర్ధన్, వెంకట్‌రెడ్డి, రాజేందర్, మహేష్, రాజు, శ్రీను, రాఘువేందర్, బాల్‌రాజ్, యాదగిరి, భక్తులు, మహిళలు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.







# కార్మిక హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తాం

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (మే 30): కార్మిక హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అలువాల రవికుమార్ అన్నారు. గురువారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలో సిఐటియు జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు స్వర్ణగంటి చంద్రయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. కార్మిక హక్కుల కోసం సిఐటియు సంఘం ఏర్పడి నేటితో 54 సంవత్సరాలు పూర్తయ్యాయి అన్నారు నాటి నుండి నేటి వరకు కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాట కొనసాగిస్తూనే అనేక విజయాలు సాధించిందన్నారు కనీస వేతనాలు చట్టబద్ధహక్కులు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగుల హక్కులు మహిళలు దళితులు రక్షణ రంగం కార్మికుల కోసం అదేవిధంగా ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రభుత్వ విధానాల మీద నిరంతరం కార్మిక వర్గాన్ని చైతన్యం చేస్తూ ఉద్యమ బాట పట్టించి సమస్య పరిష్కారం అయ్యేవరకు కృషి చేసిన ఏకైక కార్మిక సంఘం సిఐటియు మాత్రమే అన్నారు నేడు కార్మిక శాఖ అధికారులు యజమాన్యాలకు లొంగిపోయి యజమాన్యాల శాఖగా మారి కార్మికులకు అన్యాయం చేస్తున్న సందర్భంగా ప్రభుత్వాలు కూడా చూసి చూడనట్లు వదిలేస్తూ పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నారని అన్నారు రెక్కాడితే డొక్కానిందని కడుపేదల కోసం పోరాడుతూ అనేక విజయాలను సాధించిన క్రమంలో అనేక మంది అమరవీరులైన వారి ఆశయ సాధన కోసం నేటికీ పోరాటం కొనసాగిస్తూ కార్మిక రాజ్య స్థాపన కోసం ఆర్థిక రాజకీయ సామాజిక ఉద్యమాలు నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జోరాల శ్రీశైలం గ్రామ అధ్యక్షులు స్వర్ణకంటి చంద్రయ్య కటికల శంకర్ కానపురం చెన్నయ్య గద్దగూటి రాములు కిషన్ మల్లేష్ మొహమ్మద్ పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దు

## అధికారులకు బిఆర్ఎస్ నాయకుల హెచ్చరిక

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 30):జల్ పల్లి మున్సిపాలిటీ బుర్హాన్ ఖాన్ చెరువు సమీపంలో ఉన్న ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని అధికారులను హెచ్చరించారు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్.ముంపుకు గురయ్యే ఉస్మాన్ నగర్ తదితర బస్తీల ప్రజలకు రెవన్యూ, మున్సిపాలిటి అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.గురువారం జల్ పల్లి మున్సిపాలిటి అధికారులు సిబ్బంది ఉస్మాన్ నగర్ తదితర బస్తిలలో ఇంటింటికి వెళ్లి ఇళ్ల పై మార్కింగ్ చేస్తున్నారని స్థానికులు,మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు షర్ఫుద్దీన్ హమేద్ బిఆర్ఎస్ నాయకులతో కలసి ఉస్మాన్ నగర్ వెళ్లి ఇళ్ల పై మార్కింగ్ చేస్తున్న మున్సిపాలిటి సిబ్బందికి వెంటనే ఇక్కడి నుంచి వెళ్లి పోవాలని,ఇక్కడి ప్రజలకు ఇబ్బందులు కల్గించవద్దన్నారు. ఈ సందర్భంగా మీడియాతో షర్ఫుద్దీన్ హమేద్ మాట్లాడుతూ.రెండు సంవత్సరాలు క్రితం ఉస్మాన్ నగర్ తదితర బస్తిలు ముంపునకు గురైతే,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోని వెళ్లి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ముంపు భాదితులకు అండగా నిలిచారన్నారు. మూడు పుటలు భోజనం, పాలు, వైద్య సౌకర్యం, ఆశ్రయం కల్పించారని గుర్తు చేశారు.చెరువు నుంచి నీరు తొలగించడానికి కోటి రూపాయలు నిధులతో బుర్హాన్ ఖాన్ చెరువు అలుగు వద్ద గల తూము నుంచి సాలె బామ్ బావి వరకు పైప్ లైన్ వేసి చెరువులో నీరు నిలువకుండా ఆ పైప్ లైన్ ద్వారా నీటిని తొలగించారన్నారు.ఉస్మాన్ నగర్ తదితర బస్తి వాసులు పుకార్లు నమ్మవద్దని ఎవరైనా అధికారులు వచ్చి ఇబ్బందులకు గురిచేస్తే స్థానిక బిఆర్ఎస్ నాయకులకు లేదా సబితా ఇంద్రారెడ్డికి సమాచారం ఇవ్వాలని షర్ఫుద్దీన్ హమేద్ కోరారు.



## 10/10 జిపిఏ సాధించిన విద్యార్థికి జిల్లా కలెక్టర్ అభినంధనలు



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 30): నందిగామ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సుమిత్‌సింగ్ పదవతరగతి వార్షిక పరీక్షలో ఉత్తమ ప్రతిభను చూపి 10/10 జి.పి.ఏ సాధించాడు. ఈ మేరకు గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రతిభా పురస్కార కార్యక్రమంలో విద్యార్థి సుమిత్‌సింగ్‌ను జిల్లా కలెక్టర్ శంశాంక శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సుమిత్‌సింగ్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా పట్టుదల, క్రమశిక్షణతో విద్యాభ్యాసంగావించాలని సూచించారని దినేష్ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులతో పాటు నందిగామ మండలానికి చెందిన పలువురు నాయకులు , ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు ఆయన వివరించారు.

# కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంత గోనీ శివకృష్ణ డిమాండ్



యాచారం మేజర్ న్యూస్ ( మే 30): కార్పొరేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేయడం అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్మడం తగు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగో ని కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠ్య పుస్తకాలను అమ్ముతూ,విద్యార్థుల తల్లిదం డ్రులను వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. 1994 సంవత్సరంలో ప్రభుత్వం తీసుక వచ్చిన జీవో నెంబర్ 1 ప్రకారం ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలని అన్నారు. వాటిని ఏ కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా డొనేషన్లు,స్పెషల్ ఫీజులు, బస్సుఫీజు, యూనిఫామ్ ఫీజు,బుక్స్ ఫీజ్ అని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదం డ్రులను ఫీజులు వసూలు చేయడం ఆయన తప్పు పట్టారు.అవినీతికి పాల్పడుతున్న పాఠశాలలపై గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జర్నలిస్టులను గుర్తించాలి

### రంగారెడ్డి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు యంపల్లి ప్రశాంత్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 30) : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో గుర్తించాలని రంగారెడ్డి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు యంపల్లి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచం నలుమూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టులు మాత్రమేనన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు, కవులు, కళాకారులు, రచయితలు ఇలా ఎన్నో సబ్బండ వర్గాల వారు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు.

# నేడే నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 30) : నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ ఎన్నిక ప్రక్రియను శుక్రవారం పూర్తి చేయనున్నారు. ఇటివల మాజీ చైర్మెన్ రేఖాయాదగిరిపై అవిశ్వాస తీర్మానంకు నోటీసు ఇచ్చారు. ఈ అవిశ్వాస తీర్మానానికి మొత్తం 18 మంది కౌన్సిలర్లు ఉండగా 14 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చారు. ఇటివల నార్సింగి మున్సిపాలిటీ మాజీ చైర్మెన్ రేఖాయాదగిరి అవిశ్వాస తీర్మాణానికి మద్దతు ఇవ్వడంతో ఆమె పదవీచ్యుతులయ్యారు. దీంతో మున్సిపల్‌చైర్మెన్ ఎంపిక అనివార్యమైంది. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ చైర్మెన్‌ను ఎన్నుకోనున్నారు. మున్సిపల్ చైర్మెన్‌గా మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ ఎన్నిక కానున్నట్లు తెలుస్తుంది.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ రమేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 30): రాచులూర్ 33 కేవీ, ఎలిమినేడు 33 కేవీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు లేమూర్,గూడూరు, రాచులూరు, గుమ్మడవె ల్లి సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఆయా పరిధిలోని రైతులు, వర్తక, వాణిజ్యదారులు, వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

# దొరల ప్రభుత్వంలో ఘన కార్యాలు గుర్తుతెచ్చుకోండి

● జయశంకర్ సార్, కోదండరాం సార్, అందెశ్రీలను అవమానించింది మీరు కాదా? ● ఫక్తు రాజకీయ పార్టీ పేరుతో ఆంధ్రులకు సభ్యులు కట్టింది మీరు కాదా? ● అయ్యా కేసీఆర్, కేటీఆర్ మీకు ఉద్యమకారులు గుర్తుకు వచ్చారా? ● యాదగిరిగుట్టను యాదాద్రిగా మార్చింది కేసీఆర్ కాదా? ● ఉద్యమ ద్రోహులను అందలమెక్కించారు ● ఉద్యమకారులను అవమానించింది మీరు కాదా?

● కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



హైదరాబాద్, మేజర్న్యూస్ : తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్ ను రెచ్చగొట్టి, అమాయక తెలంగాణ విద్యార్థులు ఆత్మహత్యలకు కారకులు కేసీఆర్ కుటుంబం కాదా అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షకు కారకులైన ప్రొఫెసర్ జయశంకర్ సార్ లతోపాటు తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం అంటూ అద్భుత గీతాన్ని రచించిన అందెశ్రీ, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ప్రొఫెసర్ కోదండరాం సార్లను అవమానించిన ఘనత కేసిఆర్ కుటుంబం ఉందని అన్నారు. ప్రస్తుతం అందెశ్రీ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించిన రేవంత్ రెడ్డిని సంగీత దర్శకుడు కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారని విమర్శలకు తెరలేపిన బీఆర్ఎస్ నేతలు గురువింద చందంగా తయారయ్యారని అన్నారు. జాగృతి సంస్థను స్థాపించిన కల్వకుంట్ల కవిత ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పేరుతో కవితమ్మ బతుకమ్మ పాటలు ఏ ఆర్ రెహమాన్ పాడిస్తే అది ఆంధ్రుడు కాదా అని ప్రశ్నించారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన చిన్న జీయర్ స్వామి ట్రస్టుకు ఎకరానికి 12 కోట్ల వ విలువగల భూమిని 16 లక్షలకు కట్టబెట్టినారు ఆంధ్ర ఆయన కాదా? కాళేశ్వరం ప్రాజెక్టును లక్షల కోట్ల విలువ గల కాంట్రాక్టును మేఘ కృాఎష్ణా రెడ్డి కి ఇచ్చినారు వారు ఆంధ్ర ఆయన కాదా అని ప్రశ్నించారు. యాదగిరిగుట్ట డిజైను ఆనంద్ సాయి కి ఇచ్చినారు వారు ఆంధ్ర ఆయన కాదా? సినీనటి సమంత కి మన బ్రాండ్ అంబాసిడర్ చేసినారు కోట్ల రూపాయలు ఇచ్చినారు వారు ఆంధ్రమే కాదా అని ప్రశ్నించారు. శారదా పీఠానికి రెండు కోట్ల విలువ గల చేసే భూమిని ఒక రూపాయి కట్టబెట్టింది మీరు వారు ఆంధ్ర కాదా తెలంగాణకు చెందిన గాయకుడు అందెశ్రీ పాడిన గేయానికి సంగీతం ఆస్కార్ అవార్డు కీరవాణి అందిస్తే తప్పింది గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించకపోవడం మీకు సిగ్గుచేటు దాన్ని రాష్ట్ర గీతంగా ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గుర్తించి తీసుకోవడం ద్వారా ఆమోదించవలసిన విషయం దానికి గగ్గోలు పెట్టడం మీకు సిగ్గుగా లేదా, రాజముద్రలో అమరవీరు స్తూపం ఉంటే తప్పేంది అమరవీరుల త్యాగాల ఫలితం రాష్ట్రం వచ్చిందన్నారు. అధికారం కోల్పోయిన విషాదంలో కేసీఆర్ కుటుంబం టిఆర్ఎస్ నాయకులు మతితప్పి మాట్లాడుతున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శలు మానుకోకపోతే ప్రజలు రాబోయే రోజుల్లో వీరికి సరైన బుద్ధి చెబుతారని శేరీ సతీష్ రెడ్డి హెచ్చరించారు.

## ఆల్వాల్‌లో బాలాజీ మొబైల్ షాప్‌ను ప్రారంభించిన మాజీ ఎంఎల్ఏ మైనంపల్లి

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లోని ఓల్డ్ ఆల్వాల్ ఇందిరాగాంధీ విగ్రహ కూడలిలో ఏర్పాటుచేసిన బాలాజీ మొబైల్ షాప్ ను నిర్వాహకులకు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన మైనం పల్లి, కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ తో కలసి ప్రారంభించారు. గురువారం ప్రారంభించిన ఈ మొబైల్ షాప్ ప్రారంభోత్సవమ్ లో ఆయన మాట్లాడుతూ చరవాణి మనవజీవితంలో అతిముఖ్యమైన వస్తువుగామారిందని అన్నారు. సాంకేతికత పెరిగిన కొద్దీ ఎన్నో కొత్త కొత్త ఫోన్ లు మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చాయని, అరచేతిలో ప్రపంచాన్ని నేటి మనిషి చూడగలుగుతున్నాదని అన్నారు. ఫోన్ మంచికి చెడుకు రెండు విధాల ఉపయోగపడే వస్తువు అని, దానిని మంచికి, మంచి సమాచారాన్ని మాత్రమే పంచుకోవాలని అన్నారు. నిర్వాహకులు వినియోగదారుల పట్ల మర్యాదగా, వ్యవహరిస్తూ, వారు కోరిన ఫోన్ లకు సంబంధించి పూర్తి సమాచారన్ని వారికి అర్థమయ్యే రీతిలో వివరించి నాన్యమైన ఫోన్ లను, సరసమైనా ధరలకు అమ్మతూ వారి వ్యాపారన్ని అభివృద్ధిచేసుకోవాలని కోరుతున్నానాన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్,



రాజేసింహారెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, సూర్య కిరణ్, బలవంత్ రెడ్డి, నాగేశ్వర్ రావు, ఉదయ్, ప్రవీణ్, దేవేందర్, బబితా, లావణ్య, శశికల, గాయత్రి, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన బాల సాహిత్య సమ్మేళనం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో పుస్తక పఠనం, రచనాభిరుచిని పెంపొందించడం ద్వారానే సామాజిక వికాసానికి బాటలు వేయగలు గుతామని రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి సంచాలకురాలు ఎం రాధారెడ్డి అన్నారు. ఉపాధ్యా యులు ఈ విషయంలో కీలకమైన బాధ్యత నిర్వ హించాలని కోరారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహించిన మాతృమూర్తి కోడూరు శాంతమ్మ స్మారక బాల సాహిత్య సమ్మేళన సమాపనోత్సవం లో గురువారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాల్య దశలోనే ఉత్తమ గుణాలను, మాతృభాషాభిమానాన్ని పాదుకొల్పడం ఆవశ్యక మని తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రత్యేక కృషితో బాలల సమగ్ర మూర్తిమత్వ వికాసా నికి రూపొందించిన ఐదు గ్రంథాలను రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ప్రభుత్వం తరఫున అందిస్తా మని రాధారెడ్డి హామీ ఇచ్చారు. పరిషత్తు బాలల కథా సంకలనాలకోసం ఆహ్వానించిన కథల్లో ఉత్తమమైన కథలకు రాధారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. 8 మంది పెద్దలు, 5 మంది విద్యార్థి రచయితలు 1000, 500 రూపాయల చొప్పున నగదు బహుమతులు, శాలువా సత్కారం అందుకున్నారు. పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షో పన్యాసం చేస్తూ... వచ్చే సంవత్సరం నుంచి బాల సాహిత్య రంగంలో ఉత్తమ గ్రంథానికి 20000 రూపాయల నగదు పురస్కారం అందజేస్తామని ప్రకటించారు. ఇటీవలి కాలంలో బాలసాహిత్య వికాసానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని, అందులో భాగంగా పద్మభూషణ్ డాక్టర్ కె.ఐ. వరప్రసాద్ రెడ్డి సౌజన్యంతో నిర్వహించిన బాల సాహిత్య సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుంచి సుమారు 200 మంది తెలుగు ఉపాధ్యాయులు, బాల సాహితీవేత్తలు, రచయితలు, రచయిత్రులు పాల్గొ న్నారని శివారెడ్డి తెలిపారు.తెలంగాణ మోడల్ స్కూల్స్ విభాగం సంయుక్త సంచాలకురాలు పాలడుగు సరోజినీ దేవి విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ... బాలల వ్యక్తిత్వ వికాసం కోసం పరిషత్తు చేస్తున్న కృషిని ప్రశంసించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ... రెండు రోజుల్లో పాఠశాలలో తెలుగు భాష, పత్రికలు- బాలసాహిత్యం,కథ చెప్పే కళ, బాల సాహిత్యం- ప్రమాణాలు, బాలసా హిత్యం- గ్రంథాలయాలు చర్చాగోష్టులు సదస్సుల తోపాటు సంగీతం, నృత్యం ,నాటకం, చిత్రలేఖన శిల్పకళ, జానపద కళల పరిచయ కార్యక్రమం కూడా నిర్వహించామని,మంచి స్పందన లభించిందని వివరించారు. ప్రముఖ బాల సాహితీ వేత్త గరిపెల్లి అశోక్ నివేదిక సమర్పించారు.

## సాహెబ్‌నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

### డ్రైనేజీ పైప్ లైన్ పనుల పరిశీలన



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో గురువారం కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన జలమండలి మేనేజర్ భవ్యరెడ్డితో కలిసి పర్యవేక్షించాఉ. అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు సత్యనారాయణ, జగన్, ముఖేష్, వాటర్ వర్క్స సూజర్‌వైజర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆల్వాల్ :ఆల్వాల్ సర్కిల్,134డివిజన్ లో ఐ రోజు గ్లోబల్ స్కూల్ ను ప్రారంభించిన మల్కాజ్గిరి మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హన్మంతా రావు. కార్యక్రమంలో ఆయన వెంట కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్,స్కూల్ నిర్వాహకులు డైరెక్టర్ నచికెత్ రిషిత రుమాల, వేణుగోపాలచారి తదితరులు ఉన్నారు.



సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072